ఆగచ్ఛ=రమ్మా! హేవత్స=ఓయిబాలుఁడా! ఇహ=ఇప్పుడు, మాభైః=భయపడకుము, ఇతి=ఈలాగున, ఉక్త్వా=చెప్పి, మాం=నన్ను, కామంగౌరివ = కామధేనువువలె, రక్ష=రక్షింపుమా.

తా. ఓలక్ష్మీదేవీ! కామధేనువు, ఏలాగున కోరినవియెల్లనిచ్చి రక్షించునో ఆవిధముగా నీవావిర్భవించి మనోవేగమువలన వాముందటికి వచ్చి వత్సా! భయపడకుము అని చెప్పి రక్షింపుమా.

దేవి శీఘ్రంమమాగచ్ఛ
ధరణీగర్భసంస్థితే,
మాతస్త్వద్భృత్యభృత్యోహం
మృగయే త్వాం కుతూహలాత్. ౪౨

టీ. ధరణీగర్భసంస్థితే-ధరణీ=భూమియొక్క, గర్భ = గర్భమునందు, సంస్థితే=ఉన్నటువంటి, హేదేవి=ఓలక్ష్మీదేవీ! త్వం=నీవు, మమ=నాయొక్క, పురతః=ఎదుటికి, శీఘ్రం=శీఘ్రముగా, ఆగచ్ఛ=రమ్మా? హేమాతః = ఓతల్లీ! అహం=నేనును, త్వద్భృత్యభృత్యః = నీదాసానుదాసుఁడను, త్వాం = నిన్ను, కుతూహలాత్=అభిలాషవలన, మృగయే=వెదకుచున్నాను.

ఉత్తిష్ఠ జాగృహి మయి సముత్తిష్ఠ సుజాగృహి,
అక్షయ్యాన్ హేమకలశాన్ సువర్ణేన సుపూరితాన్. ౪౩

టీ. హేలక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! ఉత్తిష్ఠ=లెమ్మా! జాగృహి=జాగ్రత్తగలదానవగుము, మయి=నాయందు, సముత్తిష్ఠ=నివసింపుమా! సుజాగృహి=మిక్కిలి ప్రకాశింపుమా! అక్షయ్యాన్=నాశములేనటువంటి, సువర్ణేన=బంగారునాణెముచేత, సుపూరితాన్=మిక్కిలినిండింపఁబడినటువంటి, హేమకలశాన్=బంగారుకలశములను, నిక్షేపాన్=నిధులను.

నిక్షేపాన్ మే సమాకృష్య సముద్ధృత్యమమాగ్రతః,
సమున్నతాననా భూత్వా సమ్యగ్దేహి ధరాతలాత్. ౪౪

టీ. ధరాతలాత్=భూతములనుండి, సముద్ధృత్య=ఎత్తి, మే=నాయొక్క, అగ్రతః=ఎదుటికి, సమాకృష్య = ఆకర్షించి (అనఁగా లాగి), సమున్నతాననా-సమున్నత = మిక్కిలి పొడవైన, ఆననా = ముఖముగలదానవుగా, భూత్వా=అయి, (అనఁగా ముఖమును ఎత్తినదానవై), సమ్యక్=లెస్సఁగా, దేహి=ఇమ్మా.

తా. (43—44) ఓలక్ష్మీదేవీ! లేచి, జాగరూకరాలవై నాయందుండి మిక్కిలిప్రకాశింపుమా? అక్షయమయిన బంగారునాణెముచేతనిండింపఁబడినటువంటి స్వర్ణకలశములను నిధులను భూతలమునుండియెత్తి నాయెదుటికాకర్షించి ముఖమును లెస్సఁగా యెత్తినదానవై నాకొసఁగుమా.

మత్సన్నిధిం సమాగచ్ఛ మదాహితకృపారసా,
ప్రసీద శ్రేయసాం దోగ్ధ్రీ లక్ష్మీర్మే నయనాగ్రతః. ౪౫

టీ. హేలక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! మదాహితకృపారసా - మత్=నాకొఱకు, ఆహిత=చేయఁబడిన, కృపారసా = దయారసము గలదానవై, మత్సన్నిధిం-మత్=నాయొక్క, సన్నిధిం=సమీపమునుగూర్చి, ఆగచ్ఛ = రమ్మా! ప్రసీద=అనుగ్రహింపుమా! శ్రేయసాం=మంగళములను, దోగ్ధ్రీ = పుట్టించుచున్నటువంటి, లక్ష్మీః=లక్ష్మీస్వరూపిణివైన నీవు, మే = నాయొక్క, నయనాగ్రతః-నయన=నేత్రములయొక్క, అగ్రతః=ఎదుట, ప్రకాశయ=ప్రకాశింపుమా.

అత్రోపవిశ్య లక్ష్మీ త్వం స్థిరా భవ హిరణ్మయీ
సుస్థిరా భవ సంప్రీత్యా ప్రసన్నా వరదా భవ. ౪౬

టీ. హేలక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! హిరణ్మయీ=స్వర్ణచ్ఛాయగలిగినటువంటి, త్వం=నీవు, అత్ర=ఈ నామందిరమునందు, ఉపవిశ్య=కూర్చుండి, స్థిరా=స్థిరా సమరాలవుగా, భవ=అగుమా? సంప్రీత్యా=ప్రీతిచేత, సుస్థిరా = మిక్కిలిస్థిరచిత్తురాలవుగాను, వరదా=వరముల నిచ్చునట్టిదానవుగాను, భవ=అగుమా.

ఆనీతాం స్తు త్వయా దేవి నిధీన్తే సంప్రదర్శయ,
అద్య క్షణేన సహసా దత్వా సంరక్ష మాం సదా. ౪౭

టీ. హే దేవి=ఓలక్ష్మీ దేవీ! త్వయా=నీచేత, ఆనీతాం=తేఁబడినటువంటి, నిధీంస్తు=నిధులనుకూడ, మే=నాకు, సంప్రదర్శయ=చూపింపుమా! అద్య=ఈ, క్షణేన=క్షణకాలముచేత, సహసా=శీఘ్రముగా, దత్వా=ఇచ్చి, మాం=నన్ను, సదా=ఎల్లప్పుడును, సంరక్ష=రక్షింపుమా.

మయి తిష్ఠ తథా నిత్యం యథేంద్రాదిషు తిష్ఠసి,
అభయం కురు మే దేవి మహాలక్ష్మీ నమోస్తు తే.

టీ. ఇంద్రాదిషు=ఇంద్రాది దేవతలయందు, యథా=ఏలాగున, తిష్ఠసి = ఉన్నావో, తథా=అలాగున, నిత్యం=ఎల్లప్పుడును, మయి=నాయందు, తిష్ఠ= ఉండుమా? మహాలక్ష్మీ=మహాలక్ష్మీస్వరూపిణివైన, హే దేవి=ఓ దేవీ! మే=నాకొఱకు, అభయం=అభయదానమును, కురు=చేయుమా! తే=నీకొఱకు, నమః = నమస్కారము, అస్తు=అగుగాక.

సమాగచ్ఛ మహాలక్ష్మీ శుద్ధజామ్బూనదస్థితే,
ప్రసీద పురతః స్థిత్వా ప్రణతం మాం విలోకయ ౪౯

టీ. శుద్ధజాంబూనదస్థితే-శుద్ధ=నిర్మలమయిన, జాంబూనద = బంగారమునందు, స్థితే=ఉన్నటువంటి, హే మహాలక్ష్మీ=ఓమహాలక్ష్మీ, సమాగచ్ఛ = రమ్మా! ప్రసీద=అనుగ్రహింపుమా? పురతః = నాయొక్కయెదుట, స్థిత్వా = ఉండి, ప్రణతం=నమస్కరించినటువంటి, మాం=నన్ను, విలోకయ=చూడుమా.

లక్ష్మీర్భువం గతాభాసి యత్ర యత్ర హిరణ్మయీ,
తత్ర తత్ర స్థితా త్వం మే తవ రూపం ప్రదర్శయ. ౫౦

టీ. లక్ష్మీః=లక్ష్మీస్వరూపిణివైన, నీవు, భువం=భూమిని, గతా = పొందినదానవై, ఆభాసి=ప్రకాశించుచున్నావు, యత్ర యత్ర = ఏయేద్వీపము

నందు, హిరణ్మయీ=బంగారపుభూమి, తిష్ఠతి=ఉన్నదో, తత్ర తత్ర=ఆ ద్వీపమునందు, స్థితా=ఉన్న, త్వం=నీవు, యే=నాకు, తవ=నీయొక్క, రూ =దివ్యమంగళరూపమును, ప్రదర్శయ=చూపుమా?

క్రీడన్తి బహుధా భూమౌ పరిపూర్ణకృపా మయి,
మమ మూర్ధని తే హస్తమవిలమ్బితమర్పయ. ౫౧

టీ. భూమౌ=భూమియందు, బహుధా=అనేకరూపములచేత, క్రీడన్తి=క్రీడించుచున్న, త్వం=నీవు, మయి=నాయందు. పరిపూర్ణకృపాసతీ-పరిపూర్ణ=సంపూర్ణమయిన, కృపాసతీ=దయారసముగలదానవై, తిష్ఠ=ఉండుమా, మమ=నాయొక్క, మూర్ధని=శిరస్సునందు, తే=నీయొక్క, హస్తం = హస్తమును, అవిలంబితం=శీఘ్రముగా, అర్పయ=ఉంచుమా?

ఫలభాగ్యోదయే లక్ష్మీ సమస్తపురవాసిని,
ప్రసీద మే మహాలక్ష్మీ పరిపూర్ణమనోరథే. ౫౨

టీ. ఫలభాగ్యోదయే-ఫల=సమస్తఫలరూపములయిన, భాగ్య=సౌభాగ్యములయొక్క, ఉదయే=ఆవిర్భావముగలిగినటువంటి, సమస్తపురవాసిని-సమస్తపుర=సమస్తపట్టణములయందు, వాసిని=నివాసముగలిగినటువంటి, పరిపూర్ణమనోరథే- పరిపూర్ణ=సంపూర్ణమయిన, మనోరథే=కోరికగలిగిన, హే మహాలక్ష్మీ=ఓమహాలక్ష్మీ! మే=నాకొఱకు, ప్రసీద=అనుగ్రహింపుమా?

అయోధ్యాదిషు సర్వేషు నగరేషు సమాస్థితే,
వైభవైర్వివిధైర్యుక్తే సమాగచ్ఛముదాన్వితే. ౫౩

టీ. అయోధ్యాదిషు-అయోధ్యా=అయోధ్యాపట్టణమే, ఆదిషు=మొదలుగాఁగలిగిన, సర్వేషు=సమస్తమయిన, నగరేషు=పట్టణములయందు, సమాస్థితే=నివసించినటువంటియు, వివిధైః=అనేకవిధములుగలిగిన, వైభవైః=వివిధములతోడ, యుక్తే=కూడుకొన్నటువంటియు, ముదా = సంతోషముతోడ,

లక్ష్మ్యష్టోత్తర—౮

ఆర్వలే=కూడుకొన్నటువంటియు, హేలక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! సమాగచ్ఛ = రమ్ము. మమ=నాయొక్క, అగ్రే=అగ్రభాగమునందు, సుస్థిరా=మిక్కిలి స్థిరానురాలవుగా, భవ= అగుమా?

సమాగచ్ఛ సమాగచ్ఛ మమాగ్రే భవ సుస్థిరా,
కరుణారసనిష్పన్న నేత్రద్వయవిలాసిని. ౫౨

సన్నిధత్స్వ మహాలక్ష్మీ త్వత్పాణిం మమ మస్తకే

టీ. సమాగచ్ఛ సమాగచ్ఛ=రమ్ము రమ్ము. మమ=నాయొక్క, అగ్రే = అగ్రభాగమునందు, సుస్థిరా=మిక్కిలి స్థిరానురాలవుగా, భవ = అగుమా? హే మహాలక్ష్మీ=ఓ మహాలక్ష్మీ, త్వం=నీవు, కరుణారసనిష్పన్న - కరుణారస= దయారసముచేత, నిష్పన్న = పరిపూర్ణములయిన, నేత్రద్వయవిలాసినిపతీ-నేత్ర=నేత్రములయొక్క, ద్వయ = జంటయొక్క, విలాసినీపతీ=విలాసము గలదానివై, మమ=నాయొక్క, మస్తకే=శిరస్సునందు, త్వత్పాణిం-త్వత్=నీయొక్క, పాణిం= హస్తమును, సన్నిధత్స్వ=ఉంచుమా?

కరుణాసుధయా మాం త్వమభిషిచ్య స్థిరం కురు. ౫౩

టీ. హేలక్ష్మీ = ఓ లక్ష్మీదేవీ! కరుణాసుధయా = అమృతమువంటి దయారసముచేత, అభిషిచ్య = అభిషేకముచేసి, స్థిరం = దృఢచిత్తునిగా, కురు = చేయుమా?

సర్వరాజగృహే లక్ష్మీ సమాగచ్ఛ బలాన్వితే,
స్థిత్వాత్ర పురతో మేఽద్య ప్రసాదేనాభయం కురు.

టీ. బలా = బలముతోడ, అన్వితే = కూడుకొన్నటువంటి, సర్వ రాజగృహే-సర్వ = సమస్తమయిన, రాజ = రాజులయొక్క, గృహే = గృహమునందరి, హేలక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! సమాగచ్ఛ=రమ్ము. మే=నాయొక్క, పురతః = ఎదుట, అత్ర = క్రమముగా, స్థిత్వా = ఉండి, అద్య = ఇప్పుడు, మాం=నన్ను. ప్రసాదేన = అనుగ్రహముచేత. అభయం = భయములేని వానినిగా, కురు = చేయుమా?

సాదరం మస్తకే హస్తం నుమత్వాగ కృపయార్పయ,
సర్వరాజస్థితే లక్ష్మీ త్వత్కరా మయి తిష్ఠతు. ౫౪

టీ. హేలక్ష్మీ = ఓ లక్ష్మీదేవీ! త్వం = నీవు, మమ = నాయొక్క, మస్తకే = శిరస్సునందు. హస్తం = హస్తమును, కృపయా = దయచేత, సాదరం యథాశక్తా=ఆదరముతోడ నూనుకొన్నట్లు, ఆర్పయ = ఉంచుమా? సర్వరాజస్థితే-సర్వ = సమస్తమయిన, రాజ = రాజులయందు, స్థితే=ఉన్నటువంటి, హేలక్ష్మీ = ఓలక్ష్మీదేవీ! త్వత్ = నీయొక్క, కరా = కర, మయి = వాయందు, తిష్ఠతు = ఉండుగాక.

ఆద్యాదిశ్రీమహాలక్ష్మీ విష్ణువామాఙ్కసంస్థితే,
ప్రత్యక్షం కురు మే రూపం రక్ష మాం శరణాగతమ్.

టీ. విష్ణువామాఙ్కసంస్థితే-విష్ణు=విష్ణుమూర్తియొక్క, వామాఙ్క= ఎడమతొడయందు, సంస్థితే = కూర్చుండినటువంటి, హేఆద్యాది శ్రీమహా లక్ష్మీ- ఆద్య = మూలప్రకృతికంటె మొదటిదానివైన, ఆదిశ్రీ = ఆదిలక్ష్మి స్వరూపిణివైన, మహాలక్ష్మీ=ఓమహాలక్ష్మీ! మే=నాయొక్క, రూపం = స్వరూపమును, ప్రత్యక్షం = ప్రత్యక్షమైన దానిగా, కురు = చేయుమా! శరణాగతం= శరణమును బొందినటువంటి, మాం = నన్ను, రక్ష = రక్షింపుమా?

ప్రసీద మే మహాలక్ష్మి సుప్రసీద మహాశివే,

టీ. మహాశివే-మహత్ =గొప్పదానివైన, శివే=మంగళస్వరూపిణివైన, హేలక్ష్మీ=ఓ లక్ష్మీదేవీ! మే=నాయొక్క, ప్రసీద = అనుగ్రహమును చేయుము, సుప్రసీద = మిక్కిలి ప్రసన్నురాలవగుమా!

అచలా భవ సుప్రీతా సుస్థిరా భవ మద్గృహే. ౫౫

యావత్తిష్ఠన్తి వేదాశ్చ యావచ్చన్ద్ర దివాకరౌ,
యావద్విష్ణుశ్చ యావత్త్వం తావత్కురుకృపామయి.

టీ. వేదాశ్చ=నాలుగువేదములును, యావత్ = ఎంతకాలమువఱకు, తిష్ఠన్తి = ఉందునో, చన్ద్రదివాకరౌ = చంద్రసూర్యులు, యావత్ = ఎంతకాలమువఱకు, తిష్ఠతః=ఉందురో, తావత్ = అంతకాలపర్యంతము. మద్గృహే=నాగృహమునందు, త్వం=నీవు, అచలా=చలింపనిచానవై, సుస్థిరా=మిక్కిలి సంతుష్టురాలవై, సుస్థిరా=మిక్కిలి స్థిరచిత్తురాలవై, భవ=ఉందుమా? విష్ణుశ్చ = విష్ణువును, యావత్ = ఎంతకాలమువఱకు, తిష్ఠతి = ఉందునో, త్వం=నీవు, యావత్ = ఎంతకాలమువఱకు, తిష్ఠసి = ఉందువో, తావత్ = అంతకాలపర్యంతము, మయి = నాయందు, కృపాం = దయను, కురు = చేయుమా?

చాన్ద్రీకలా యథా శుక్లే వర్ధతే సా దినే దినే,
తథా దయా తే మయ్యేవ వర్ధతామభివర్ధతామ్. ౬౧

టీ. చాన్ద్రీ = చంద్రసంబంధినియు, సా = ఆ, కలా=కళ, యథా= వీలాగున, శుక్లే=శుక్లపక్షమునందు, దినేదినే = ప్రతిదినమునందు, వర్ధతే= వృద్ధిబొందుచున్నదో, తథా = అలాగున, తే = నీయొక్క, దయా = దయ, మయ్యేవ = నాయందే, వర్ధతాం=వృద్ధినొందునుగాక. అభివర్ధతాం= మిక్కిలి వృద్ధినొందునుగాక.

యథా వైకుణ్ఠనగరే యథా వై క్షీరసాగరే,
తథా మద్భవనేతిష్ఠ స్థిరం శ్రీవిష్ణునాసహా. ౬౨

టీ. హే శ్రీ = ఓ లక్ష్మీదేవీ! త్వం, నీవు, యథా=వీలాగున, వైకుంఠవైకుంఠనగరమునందు, తిష్ఠసి = ఉన్నావో, క్షీరసాగరే=పాలసముద్రమువందు, యథా = వీలాగున, తిష్ఠసి = ఉన్నావో, తథా = అలాగున,

మద్భవనే=నాయొక్క, భవనే=గృహమునందు, శ్రీవిష్ణునాసహా = శ్రీమహావిష్ణువులోనుండి, స్థిరం=స్థిరముగా, తిష్ఠ=ఉండుమా?

యోగినాం హృదయే నిత్యం యథా తిష్ఠసి విష్ణునా,
తథా మద్భవనే తిష్ఠ స్థిరం శ్రీవిష్ణునాసహ. ౬౩

టీ. యోగినాం = యోగీశ్వరులయొక్క, హృదయే=మనస్సునందు, నిత్యం = ఎల్లప్పుడు, విష్ణునాసహా = విష్ణువులోనుండి. యథా = వీలాగున, తిష్ఠసి = ఉన్నావో, తథా = అలాగున, మద్భవనే=నాయొక్క భవనే=గృహమునందు, శ్రీవిష్ణునాసహ = శ్రీమహావిష్ణువులోనుండి, స్థిరం= స్థిరముగా, తిష్ఠ = ఉండుమా?

నారాయణస్య హృదయే భవతీ యథాస్తే
నారాయణోపి తవ హృత్కమలే యథాస్తే,
నారాయణ స్త్వమపి నిత్య విభూ తిరైవ
తౌ తిష్ఠతాం హృది మమాపి దయాన్వితౌ శ్రీ. ౬౪

టీ. భవతీ = నీవు, నారాయణస్య = నారాయణమూర్తియొక్క, హృదయే = వక్షస్థలమునందు, యథా = వీలాగున, అస్తే = ఉన్నావో, నారాయణోపి = నారాయణమూర్తియును, తవ=నీయొక్క, హృత్కమలే= హృదయారవిందమందు, యథా = వీలాగున, అస్తే=ఉన్నాడో, తద్వత్= అలాగునసే. నిత్యవిభూ= నిత్య = నిత్యస్వరూపులయిన, విభూ=సర్వలోక వ్యాపకులయిన, త్వమపి=నీవును, నారాయణం = నారాయణమూర్తియును, దయాన్వితౌ = దయతోగూడినవారలై. హే శ్రీ = ఓలక్ష్మీదేవీ! తౌ=ఆ మీరలు, మమ=నాయొక్క, హృద్యపి=మనస్సునందును, తిష్ఠతాం= ఉండుడీ.

తా. ఓ లక్ష్మీదేవీ ! నీవు, శ్రీమన్నారాయణమూర్తియొక్క వక్షస్థలమునందును, శ్రీమన్నారాయణమూర్తి నీయొక్క హృదయకమలమందు

దును, ఏవిధముగా నుండెదరో, అదేవిధముగా, నిత్యస్వరూపులును, సర్వవ్యాపకులు నగు మీరిరువురు మిక్కిలి దయతోఁగూడుకొన్నవారలై నాహృదయమునందు స్థిరముగానుండులాగున ప్రార్థించుచున్నాఁడను.

విజ్ఞానవృద్ధిం హృదయే కురు శ్రీః
సౌభాగ్యవృద్ధిం కురు మే గృహే శ్రీః,
దయాసువృష్టిం కురుతాం మయి శ్రీః
సువర్ణవృష్టిం కురు మే కరే శ్రీః. ౬౫

టీ. హే శ్రీః=ఓలక్ష్మీదేవీ ! మమ=నాయొక్క, హృదయే=మనసునందు, విజ్ఞానవృద్ధిం=శాస్త్రజ్ఞానవృద్ధిని, కురు=చేయుమా? మే = నాయొక్క, గృహే=గృహమునందు, సౌభాగ్యవృద్ధిం=ఐశ్వర్యవృద్ధిని, కురు=చేయుమా? మయి=నాయందు, తాం=ఆ, దయాసువృష్టిం-దయా=దయారసముయొక్క, సువృష్టిం=శ్రేష్ఠమయినవర్షమును, కురు=చేయుమా? (అనఁగా దయారసమును వర్షింపుమా యనిభావము.) మే=నాయొక్క, కరే=హస్తమునందు, సువర్ణవృష్టిం=కనకవర్షమును, కురు=చేయుమా?

తా. ఓ లక్ష్మీదేవీ ! శాస్త్రజ్ఞానాభివృద్ధియు, సౌభాగ్యవృద్ధియు కల్గునట్లొనర్పుమా? దయారసమును వర్షింపుమా? నాయొక్క హస్తమునందు సువర్ణమును వర్షింపుమా?

న మాం త్యజేథా శ్రీతకల్పవల్లీ
సద్భక్తచింతామణికామధేనుః,
నమాం త్యజేథా భవ సుప్రసన్నా
గృహే కళత్రేషుచ పుత్త్రవర్గే. ౬౬

టీ. శ్రీతకల్పవల్లీ-శ్రీత = ఆశ్రితులకు, కల్పవల్లీ = కల్పవృక్షలతికవైన, సద్భక్త...కామధేనుః- సత్=శ్రేష్ఠమయిన, భక్త = భక్తులకు. చింతా

మణి=చింతామణివైన, (అనఁగా కోరఁబడిన సకలపదార్థములనిచ్చునట్టి దేవరత్నమయిన) కామధేనుః=కామధేనువైన, త్వం=నీవు, మాం=నన్ను, నత్యజేథాః=విడువకుము. సుప్రసన్నా = మిక్కిలి ప్రసన్నురాలవుగా, భవ=అగుమా? మమ=నాయొక్క, గృహే=గృహమునందును, కళత్రేషుచ=భార్యలయందును, పుత్త్రవర్గే=పుత్త్రసమూహమునందును, తిష్ఠ=ఉండుమా?

తా. ఓ లక్ష్మీదేవీ ! నిన్నాశ్రయించిన సద్భక్తులకు కల్పవృక్షలతికవలెను, చింతామణివలెను, కామధేనువువలెను గాపాడునట్టినీవు, నన్నువిడువక నాకు మిక్కిలి ప్రసన్నురాలవై. నాగృహకళత్రపుత్త్రవర్గాదులయందు సదా నివసించియుండుమా?

కుక్షీబీజమ్.—ఓం. అం. ఆం. ఈం. ఏం. ఐం.

ఆద్యాదిమాయే త్వమజాణ్డబీజమ్
త్వమేవ సాకార నిరాకృతీ త్వమ్,
త్వయా ధృతశ్చాబ్జభవాణ్డసఙ్ఘ
శ్చిత్రం చరిత్రం తవదేవి విష్ణోః. ౬౭

టీ. ఆద్యాదిమాయే - ఆద్య=పురాతనురాలవైన, ఆదిమాయే = ఆదిమాయాస్వరూపిణివైన, ఓ లక్ష్మీదేవీ ! త్వం=నీవు, అజాణ్డబీజం - అజాణ్డ=బ్రహ్మాండమునకు, బీజం=కారణస్వరూపిణివి, త్వమేవ=నీవే, సాకార=ఆకారముతోఁ గూడుకొన్నదానవు, నిరాకృతీ = ఆకారములేనిదానవు, త్వయా=నీచేత, అబ్జభవాండసంఘః-అబ్జభవాండ = బ్రహ్మాండములయొక్క, సంఘః=సమూహమును, (అనఁగా ఆమెకుక్షిలో అనేక బ్రహ్మాండములు నివసించియున్నవనిభావము.) ధృతః=ధరింపఁబడినది. అతః=ఈకారణమువల్ల, విష్ణోః=విష్ణువునకు, దేవి=భార్యవైన యోలక్ష్మీ ! తవ=నీయొక్క, చరిత్రం=కథ, చిత్రం=ఆశ్చర్యకరమయినది.

తా. పురాతనురాలవును, ఆదిమాయాస్వరూపిణియును, శ్రీమహావిష్ణువునకు భార్యవు నైన యోలక్ష్మీదేవీ! నీవు బ్రహ్మాండమునకు కారణస్వరూపిణివియును, ఆకారముతోఁ గూడుకొన్నదానవును, ఆకారములేనిదానవు నైయున్నావు; నీకుక్షియందు అనేక బ్రహ్మాండములు నివసించియున్నవి. ఇట్టిప్రభావముగల నీచరిత్రమును జెప్పుట కాశ్చర్యమయినదనుట.

బ్రహ్మరుద్రాదయో దేవాః వేదాశ్చాపి నశక్నుయుః,
మహిమానం తవ స్తోతుం మందోహం శక్నుయాం కథమ్.

టీ. హేదేవి=ఓలక్ష్మీదేవీ! తవ=నీయొక్క, మహిమానం=మహిమను, స్తోతుం=స్తుతించుటకొఱకు, బ్రహ్మరుద్రాదయః=బ్రహ్మరుద్రులు మొదలుగాఁ గలిగిన, దేవాః=దేవతలును, వేదాశ్చాపి=నాలుగు వేదములును, నశక్నుయుః=సమర్థములుగా నేరవు. మందః=మందబుద్ధిగలిగిన, అహం=నేను, కథం=ఎట్లు? శక్నుయామ్=సమర్థుఁడనగుడును. (అనఁగా కానని భావము.)

అమ్బ త్వద్వత్సవాక్యాని సూక్తాసూక్తాని యాని చ,
తాని స్వీకురు సర్వజ్ఞే దయాళుత్వేన సాదరమ్. ౬౯

టీ. హే అంబ=ఓతల్లీ! యాని=ఏ, త్వద్వత్సవాక్యాని-త్వత్=నీయొక్క వత్స=బిడ్డయొక్క, వాక్యాని=మాటలు, సూక్తాసూక్తాని=స్పష్టములుగాను అస్పష్టములుగాను, భవన్తః=అగుచున్నవో, తాని=ఆమాటలను, సర్వజ్ఞే=సర్వజ్ఞురాలవైన యోలక్ష్మీదేవీ! దయాళుత్వేన=దయారసముగల దానవగుట చేత, సాదరం=ఆదరముతోఁగూడుకొన్నట్లు, స్వీకురు=అంగీకరింపుమా?

తా. తల్లివైన యోలక్ష్మీదేవీ! బిడ్డయొక్క మాటలు తప్పైనను, ఒప్పైనను తల్లి యేవిధముగా అంగీకరించునో, అదేవిధముగా సర్వజ్ఞురాలవును, దయాళువునైన నీవు నామాటలను మిక్కిలి ప్రేమతోఁగూడుకొన్నదానవై గ్రహింపుమా? (అనఁగా నీవు నాతల్లివిగాన నన్ను నీబిడ్డవలె చూడవలయునను.

భవన్తీం శరణం గత్వా కృతార్థా స్స్యుః పురాతనాః,
ఇతి సంచిన్త్య మనసా త్వా మహం శరణం వ్రజే. ౭౦

టీ. పురాతనాః=పూర్వీకులు, భవన్తీం=నన్ను, శరణం=రక్షకురాలినిగా, గత్వా=పొంది, కృతార్థాః=కృతార్థులుగా, స్యుః=అయిరో, ఇతి=ఈలాగున, మనసా=మనస్సుచేత, సంచిన్త్య=ఆలోచించి, అహం=నేను, త్వాం=నిన్ను, శరణం=రక్షకురాలినిగా, వ్రజే=పొందుచున్నాను.

తా. ఓలక్ష్మీదేవీ! పూర్వీకులు నీయొక్క రక్షకత్వమునుబొంది యేవిధముగా కృతార్థులయిరో అదేవిధముగా నేనును కృతార్థుఁడ నగుదుననితలఁచి నీయొక్క రక్షకత్వమును బొందుచున్నాను.

అనన్తా నిత్యసుఖినః త్వద్భక్తాస్త్వత్పరాయణాః,
ఇతి వేదప్రమాణాద్ధి దేవి త్వాం శరణం వ్రజే. ౭౧

టీ. దేవి=ఓలక్ష్మీదేవీ! అనన్తాః=అంతములేనటువంటి, త్వత్పరాయణాః-త్వత్=నీయందు, పరాయణాః=ఆసక్తచిత్తులయిన, త్వద్భక్తాః=నీయొక్క భక్తులు, నిత్యసుఖినః-నిత్య=ఎల్లప్పుడు, సుఖినః=సుఖవంతులై, తిష్ఠన్తి=ఉన్నారో, ఇతి=ఈలాగున, వేదప్రమాణాత్=వేదములయొక్క ప్రామాణ్యముపలన, అహం=నేను, త్వాం=నిన్ను, శరణం=రక్షకురాలినిగా, వ్రజేహి=పొందుచున్నానుగదా.

తా. ఓలక్ష్మీదేవీ! నిన్నెల్లప్పుడు ధృఢచిత్తులై పారాయణము [illegible] నట్టి నీభక్తులనేకులు నిత్యసుఖులై యున్నారని వేదప్రామాణ్యములవలన [illegible] యుచున్నది గాన, అట్టిమహిమగల నిన్ను రక్షకురాలినిగాఁ బొందుచున్నాఁడను; నన్ననుగ్రహింపుమా?

తవ ప్రతిజ్ఞా మద్భక్తా ననశ్యన్తీత్యపి క్వచిత్,
ఇతి సంచిన్త్య సంచిన్త్య ప్రాణాన్ సన్ధారయామ్యహమ్.

టీ. మద్భక్తాః=నాయొక్క భక్తులు, క్వచిదపి = ఒకానొకప్పుడును, వనశ్యన్తీతి = నశింపరని, తవ=నీయొక్క, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞ, ఇతి=ఈలాగున, సంచిన్త్య సంచిన్త్య=స్మరించి స్మరించి, అహం=నేను, ప్రాణాన్=ప్రాణములను, సంధారయామి=ధరించియున్నాను (అనఁగా, నీ ప్రతిజ్ఞలనునమ్మి జీవించియున్నాను).

తా. ఓలక్ష్మీదేవీ! నిన్ను స్థిరచిత్తముతో ననవరతము భక్తిజేయువారల నెప్పటికిని గాపాడెదను అనునట్టి నీయొక్క ప్రతిజ్ఞను పలుమాఱుస్మరించుచు జీవించియున్నాను.

త్వదధీనస్త్వహం మాతః త్వత్కృపా మయి విద్యతే,
యావత్సంపూర్ణకామస్స్యాం తావద్దేహి దయానిధే. ౭౩

టీ. హే దయానిధే=దయాసముద్రురాలవైన. హే మాతః=ఓతల్లీ! అహం=నేను, త్వదధీనః - త్వత్=నీయొక్క, అధీనః=చాసుఁడను. త్వత్కృపా-త్వత్=నీయొక్క, కృపా=దయ, మయి=నాయందు, విద్యతే=ఉన్నది. యావత్=ఎప్పుడు, అహం = నేను, సంపూర్ణకామః-సంపూర్ణ = పరిపూర్ణమయిన, కామః=కోరికగలవాఁడనుగా, స్యాం=అగుదునో? తావత్=అప్పుడు, ఫలం=సంపూర్ణఫలమును, దేహి = ఇమ్మా! (అనఁగా నేను నీవలన పరిపూర్ణఫలమును గోరినప్పుడు కటాక్షించి యియ్యవలసినదని భావము).

తా. దయాసముద్రురాలవును, తల్లియునైనయోలక్ష్మీదేవీ! నేనెప్పుడు నీయధీనుఁడ నగుచున్నానో అప్పుడు నీకృప నాయందున్నది గాన నేను సంపూర్ణకాముఁడైనప్పుడు సంపూర్ణఫలము నొసంగుమా?

క్షణమాత్రం న శక్నోమి జీవితుం త్వత్కృపాంవినా
జలజాని నజీవన్తి జలం త్యక్త్వా జలగ్రహః. ౭౪

టీ. హే లక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! త్వత్=నీయొక్క. కృపాంవినా=దయను విడిచి. క్షణమాత్రం=క్షణకాలమును, జీవితుం=జీవించుటకొఱకు, నశక్నోమి

=సమర్థుఁడనుగాను. జలజాని=కమలములును. జలగ్రహః-జల = ఉదకమునందుండెడు, గ్రహః=మకరములు, జలం=ఉదకమును, త్యక్త్వా=విడిచి, నజీవన్తి =జీవింపవుగదా?

తా. లక్ష్మీదేవీ! కమలములును, మకరములును ఉదకమును విడిచి లయటికివచ్చినయెడల ఏవిధముగా నశించునో అదేవిధముగా నీకృప నాయందు లేకపోవునేని క్షణకాలమైనను జీవింపను.

యథాహి పుత్త్రవాత్సల్యాజ్జననీ ప్రస్నుతస్తనీ,
వత్సం త్వరితమాగత్య సంప్రీణయతి వత్సలా. ౭౫

టీ. జననీ=తల్లియగుగోవు, యథా = ఏలాగున, పుత్త్రవాత్సల్యాత్-పుత్త్ర=దూడయందు, వాత్సల్యాత్=ప్రేమవలన. ప్రస్నుతస్తనీసతీ-ప్రస్నుత=క్షీరముచేతఁ దడుపఁబడిన, స్తనీసతీ=స్తనములుగలదై. త్వరితం = శీఘ్రముగా, వత్సం=దూడను, ఆగత్య=పొంది, వత్సలాసతీ=ప్రేమగలిగినదై, సంప్రీణయతి =సంతోషింపఁజేయుచున్నదో.

యది స్యాం తవ పుత్త్రోహం మాతా త్వం యది మామకీ,
దయాపయోధరస్తన్యసుధాభిరభిషిఞ్చ్య మామ్. ౭౬

టీ. అహం=నేను, తవ=నీకు, పుత్త్రః = పుత్త్రుఁడనుగా, స్యాంయది= అగుదునేని, త్వం=నీవు, మామకీ=నాయొక్కసంబంధినియగు, మాతా=తల్లివిగా, స్యాచ్చేత్=అగుదువేని, మాం=నన్ను, త్వం=నీవు. దయా...సుధాభిః-దయా=దయాధిసమనెడు, పయోధరస్తన్యసుధాభిః = అమృతములవంటి స్తనక్షీరములచేత, మాం=నన్ను. అభిషిఞ్చ్య=అభిషేకమును జేయుమా? (అనఁగా తడుపుమా యనిభావము).

తా. (75-76) ఓలక్ష్మీదేవీ! తల్లియగు ఆవు. తనదూడయందుగల ప్రేమాతిశయమువలన పాలచేతఁ దడుపఁబడిన స్తనములుగలదై యేవిధముగా

తనదూడను త్వరితముగాఁబొంది పాలిచ్చి సంతోషింపఁజేయుచున్నదో, నీ వదేవిధముగా నేను నీకు పుత్త్రుఁడనైతినేని నీవు నాకు తల్లివైతివేని దయారస మనెడు అమృతములవంటి స్తనక్షీరములచేత నన్ను తడుపుమా?

మృగ్యో న గుణలేశోఽపి మయి దోషైకమన్దిరే,
పాంసూనాం వృష్టిబిన్దూనాం దోషాణాఞ్చ నమే మతిః ౭౭

టీ. హే లక్ష్మి=ఓలక్ష్మీదేవీ! దోషైకమన్దిరే-దోష=పాపములకు, ఏక మన్దిరే=ముఖ్యస్థానమయినటువంటి, మయి=నాయందు, గుణలేశోఽపి = సద్గుణ లేశమయినను, మృగ్యః=వెదుకఁదగినదిగా, న=లేదు. పాంసూనాం=భూపరాగములయొక్కయు, వృష్టిబిందూనాం=వర్షబిందువులయొక్కయు, మే=నాయొక్క, దోషాణాఞ్చ=పాపములయొక్కయు, మతిః=సంఖ్య, నగోచరా=మనోగోచరమయినదికాదు.

తా. ఓలక్ష్మీదేవీ! భూపరాగములయొక్కయు, వర్షబిందువులయొక్కయు సంఖ్య యెట్లు లెక్కించుట కసాధ్యమో, అట్లు పాపములకు ముఖ్యస్థానమయిన నాయందు సద్గుణము లేశమయినను దొరకదనుట.

పాపినామహమేకాగ్రో దయాళూనాం త్వమగ్రణీః,
దమనీయోమదన్యోస్తి తవ కోత్ర జగత్త్రయే. ౭౮

టీ. అహం=నేను పాపినాం=పాపాత్ములకు, ఏకాగ్రః=మొదటివాఁడను. త్వం=నీవు, దయాళూనాం=దయగలవారికి, అగ్రణీః=మొదటిదానవు. అత్ర=ఈ, జగత్త్రయే=మూఁడులోకములయందును, తవ=నీకు, దయనీయః=శిక్షింపఁదగినవాఁడు, మత్=నాకంటె, అన్యః=ఇతరుఁడైనవాఁడు, కః=ఎవఁడు? అస్తి=ఉన్నాఁడు.

తా. ఓలక్ష్మీదేవీ! నేను పాపాత్ములలో మొదటివాఁడను. నీవుదయాళువులలో మొదటిదానవు, కాన ఈ మూఁడులోకములయందును నాకంటె శిక్షింపఁదగినవారెలు నీకెవరుగలరు. (అనఁగా ఎవరును లేరనుట).

విధినాహం నసృష్టశ్చేన్నశ్యే తవ దయాళుతా,
ఆమయోవా నసృష్టశ్చేత్ ఔషధస్య వృథోదయః. ౭౯

టీ. అహం=నేను, విధినా=బ్రహ్మదేవునిచేత, నసృష్టశ్చేత్=సృష్టింపఁబడనివాఁడనైతినేని, తవ=నీయొక్క, దయాళుతా=దయాళుత్వము, నశ్యేత్=నశించును. ఆమయోవా=రోగమయినను, నసృష్టశ్చేత్=సృష్టింపఁబడనిదైనచో, ఔషధస్య = మందుయొక్క, ఉదయః=ఉత్పత్తి, వృథా = వ్యర్థము, స్యాత్ = అగును.

తా. ఓ లక్ష్మీదేవీ! రోగము సృష్టింపఁబడనియెడల మందుయొక్క యుత్పత్తి యేవిధముగా ప్రకాశింపదో, అదేవిధముగా నేను బ్రహ్మదేవునిచే సృష్టింపఁబడనిచో నీయొక్క దయాళుత్వ మెట్లు ప్రకాశింపఁగలదు? (అనఁగా ప్రకాశింపదనుట).

కృపామదగ్రజా కిన్తే అహం కింవా తదగ్రజః,
విచార్య దేహి మే విత్తం తవ దేవి దయానిధే. ౮౦

టీ. తే=నీయొక్క, కృపా=దయ. మదగ్రజా కిం = నేనేఅన్నగాఁ గలిగినదాయేమి? అహం = నేను, తదగ్రజః=తత్ [illegible] ఆ[illegible]దయయే, అగ్రజః=అక్కగారుగాఁ గలిగినవాఁడనా యేమి? ఇతి=ఈ [illegible]గున, విచార్య = ఆలోచించి, దయానిధే=దయాసముద్రురాలవయిన, దేవి=ఓలక్ష్మీదేవీ! మే=నాకు, తవ=నీయొక్క, విత్తం=ధనమును, దేహి=ఇమ్మా.

తా. దయాసముద్రురాలవైన యోలక్ష్మీదేవీ! నేను జననమొందిన తరువాత నీదయ సృష్టింపఁబడినదా? లేక నీదయ సృష్టింపఁబడినవెనుక నేను సృష్టింపఁబడినాఁడనా? ఏదిముందో విచారించి నీయొక్క ధనము నొసఁగుమా?

మాతా పితా త్వం గురు సద్గతిశ్రీః
త్వమేవ సంజీవనహేతుభూతా,

అన్యా నమస్యే జగదేకనాథే
త్వదీ సర్వం మమ దేవి సత్యమ్. ౮౧

టీ. హేదేవీ=ఓలక్ష్మీదేవీ! త్వం=నీవు, మమ=నాకు, మాతా = కల్గివి, పితా=తండ్రివయిచావవు, గురు=గురుస్వరూపిణివి,సద్గతిశ్రీ=సద్గతి సంపద్రూపివి, ఆనందా=ఆనందస్వరూపిణివనుట. త్వమేవ=నీవే, పంజీవన హేతుభూతా-సంజీవన=జీవించుటకు హేతుభూతా = కారణస్వరూపిణివి, హేజగదేకనాథే! జగత్=లోకమంతటికిని నాథా=ప్రధానేశ్వరివైన లక్ష్మీదేవీ! అన్యం=ఇతర దేవతను, వమస్తేన్నస్తిపుట. హే దేవి=ఓలక్ష్మీదేవీ!త్వమేవ=నీవే,మమ=నాకు, సర్వం=సమస్తప్రపంచాత్మస్వరూపిణివి, సత్యం=యథార్థము.

తా. లోకములకు ప్రధానేశ్వరివైన లక్ష్మీదేవీ! నేను నిన్నుదప్ప వేరొక దేవతను నమ్మను. ఏలన, నీవునాకు తల్లివి, తండ్రివి, గురుస్వరూపిణివి, సద్గతి సంపదాస్వరూపిణివి, జీవించుటకు హేతుభూతురాలవు, యథార్థముగా నాకు సమస్తదేవతాస్వరూపిణివి నీవే.

హృదయాదిమంత్రము—ఓం, హ్రాం, హ్రీం, హ్రూం, హ్రైం, హ్రౌం, హ్రః, హాం, ఫట్, ఖురు ఖురు స్వాహా.

ఆద్యాదిలక్ష్మీ త్వమ్ ప్రసన్నా విశుద్ధవిజ్ఞానసుఖైకదోగ్ధ్రీ,
అజ్ఞానహా నిర్గుణాతిరిక్తా ప్రజ్ఞానజ్ఞేత్రీ భవ సుప్రసన్నా.

టీ. హేదేవీ=ఓలక్ష్మీదేవీ! త్వం=నీవు, ఆద్యా=ప్రధానస్వరూపిణివి, ఆదిలక్ష్మీ = ఆదిలక్ష్మీస్వరూపిణివి, కథం = ఏకారణముచేత, సుప్రసన్నా=మిక్కిలి ప్రసన్నురాలవైనా, భవ = అగుమా? త్వం=నీవు, విశుద్ధ...దోగ్ధ్రీ-విశుద్ధ=విస్తులమయిన, జ్ఞాన=ఆత్మజ్ఞానమనేకవయిన, సుఖ=ఆనందమును, ఏకమోక్షార్థము... దోగ్ధ్రీ = పట్టించుచున్న దానవు. అజ్ఞాన=అజ్ఞానమును, హా=నశియఁజేయుచున్న దానవు. త్రిగుణాతిరిక్తా-త్రిగుణ=సత్త్వరజస్తమో

గుణములచేత, అతిరిక్తా = ఆవీకుదూరురాలవు. ప్రజ్ఞానజ్ఞేత్రీ-ప్రజ్ఞాన=జ్ఞానమే, జ్ఞేత్రీ=చక్షుస్సుగాఁగలదానవు.

తా. ప్రధానస్వరూపిణియు, ఆదిలక్ష్మీస్వరూపిణియగు నైన యోలక్ష్మీదేవీ! నీవు దోషరహితమగు ప్రజ్ఞానముచేతనయిన బ్రహ్మానందమును ముఖ్యమగునట్లుగాఁ గలుగఁజేయుచున్న దానవును, అజ్ఞానమును నశింపఁజేయుచున్న దానవును, సత్త్వరజస్తమోగుణములచేత అతీతురాలవును, జ్ఞానమే నేత్రముగాఁ గలదానవు నైనందున, నీవు నాకు మిక్కిలి ప్రసన్నురాలవగుమా?

ఆశేషవాగ్జాడ్యమలాపహా శ్రీ
నవం నవం సుష్ఠుసువాక్యదాయినీ,
మమైవ జిహ్వాగ్రసురంగనర్తినీ
భవ ప్రసన్నా వదనేచ మే శ్రీః. ౮౩

టీ. ఆశేష...హా శ్రీ-ఆశేష=అధికమయిన,వాక్=వాక్కులయొక్క, జాడ్య=జడత్వమనెడు, మల=దోషములను, అపహా శ్రీ = నశింపఁజేయుచున్న దానవు, నవం నవం=మిక్కిలి నూతనమగునట్లు, సుష్ఠు=శ్రేష్ఠమగునట్లు, సువాక్యదాయినీ = మంచివాక్కులనిచ్చుచున్న దానవు. మమ = నాయొక్క, జిహ్వాగ్ర...నర్తినీ-జిహ్వాగ్ర=నాలుకయొక్క కొనయనెడి, సురంగ=సమ్మగునాట్యస్థలమునందు, నర్తినీ=నటించుచున్న దానవు. తతఏవ=ఆకారణమువలన, హే శ్రీ=ఓలక్ష్మీదేవీ! మే=నాయొక్క, వదనేచ=ముఖమునందును, ప్రసన్నా=ప్రసన్నురాలవైనా, భవ=అగుమా?

తా. ఓలక్ష్మీదేవీ ! నీవు నాయొక్క అపశబ్దముల నన్నిటిని బోగొట్టి సుశబ్దములుగాఁ జేయుచున్న దానవును, నాయొక్క జిహ్వాగ్రమనెడు సమ్మగునాట్యస్థలమునందు నర్తనము జేయుచున్న దానవు నైనందున, నాయెడలకు ప్రసన్నురాలవగుమా?

సమస్త సంపత్సువిరాజమానా
సమస్తతేజస్సువిభాసమానా,
విష్ణుప్రియే త్వం భవ దీప్యమానా
వాగ్దేవతా మే వదనే ప్రసన్నా. ౮౪

టీ. హే లక్ష్మీ = ఓలక్ష్మీదేవీ ! త్వమ్=నీవు, సమస్త = సమస్తమయిన, సంపత్=సంపత్తులచేత, సువిరాజమానా=మిక్కిలి ప్రకాశించుచున్నదానవు. సమస్త తేజస్సువిభాసమానా - సమస్త = సంపూర్ణమయిన, తేజః=తేజస్సుచేత, సువిభాసమానా=మిక్కిలి ప్రకాశించుచున్నదానవు. హే విష్ణుప్రియే-విష్ణు=విష్ణువునకు, ప్రియే = ప్రియురాలవైన యోలక్ష్మీదేవీ ! దీప్యమానా=ప్రకాశించుచున్న, వాగ్దేవతా = సరస్వతీస్వరూపిణివైన, త్వం=నీవు, మే=నాయొక్క, వదనే=ముఖమునందు, ప్రసన్నా = ప్రసన్నురాలవుగా, భవ=అగుమా!

తా. ఓలక్ష్మీదేవీ ! సకలసంపదలచేతఁ బ్రకాశించుచున్న దానవును, సంపూర్ణమయిన తేజస్సుచేత మిక్కిలి తేజరిల్లుచున్నదానవును, శ్రీమహావిష్ణువునకు ప్రియురాలవును, మిక్కిలి ప్రకాశించుచున్న సరస్వతీస్వరూపిణియు నైన నీవు నాయెదుట ప్రత్యక్ష మగుమా!

సర్వప్రదర్శే సకలార్థదే త్వమ్
ప్రభాసులావణ్య దయాప్రదోగ్ధ్రీ,
సువర్ణదే త్వం సుముఖీ భవ శ్రీః
హిరణ్మయీ మే నయనే ప్రసన్నా. ౮౫

టీ. సర్వప్రదర్శే - సర్వ = సమస్తపదార్థములను, ప్రదర్శే=కటాక్షముచేతఁ జూపించుచున్నటువంటి, సకలార్థదే - సకల = సమస్తమయిన, అర్థదే=పదార్థములనిచ్చుచున్నటువంటి, సువర్ణదే = స్వర్ణసౌభాగ్యమునిచ్చు

చున్నటువంటి, హే శ్రీః=ఓలక్ష్మీదేవీ! త్వం=నీవు, ప్రభాసు...ప్రదోగ్ధ్రీ - ప్రభా=దేహకాంతిని, సులావణ్య=మంచిలావణ్యమును, దయా = దయారసమును, ప్రదోగ్ధ్రీసతీ=పుట్టించుచున్నదానవై, సుముఖీ = మంచిముఖముగల దానవుగా, భవ=అగుమా. హిరణ్మయీ = బంగారువన్నెగలిగిన, త్వం=నీవు, మే=నాయొక్క, నయనే=నేత్రమునందు, ప్రసన్న = ప్రసన్నురాలవుగా, భవ=అగుమా.

తా. సకలపదార్థములను గృపచేఁజూపించుచున్న దానవును, సకలపదార్థముల నొసంగుచున్నదానవును, సువర్ణ సౌభాగ్యమును గలుగఁజేయుచున్న దానవునైన యోలక్ష్మీదేవీ! దేహకాంతిని, మంచిలావణ్యమును దయారసమును బుట్టించుచున్నదానవు నైన నీవు ప్రసన్నురాల వగుమా. బంగారువన్నె గలిగిననీవు నానేత్రముల కగపడుమా.

సర్వార్థదా సర్వజగత్ప్రసూతిః
సర్వేశ్వరీ సర్వభయోపహన్త్రీ,
సర్వోన్నతా త్వం సుముఖీ భవ శ్రీః
హిరణ్మయీ మే భవ సుప్రసన్నా. ౮౬

టీ. సర్వార్థదా=సకలవస్తువులనిచ్చుచున్నటువంటి, సర్వ...ప్రసూతిః-సర్వ=సమస్తమయిన, జగత్=లోకములను, ప్రసూతిః=కారణస్వరూపిణివైన, సర్వేశ్వరీ-సర్వ = సమస్తలోకములకు, ఈశ్వరీ=ప్రభువురాలవైన, సర్వ...హన్త్రీ-సర్వ=సమస్తమయిన, భయ=భయములను, అపహన్త్రీ=పోఁగొట్టుచున్నదానవైన, సర్వోన్నతా-సర్వ=సమస్తశక్తులకంటె, ఉన్నతా=అధికురాలవైన, సుముఖీ=మంచిముఖముగలదానవైన, హిరణ్మయీ = స్వర్ణచ్ఛాయగలిగినటువంటి, త్వం=నీవు, మే=నాకు, ప్రసన్నా=మిక్కిలి ప్రసన్నురాలవుగా, భవ=అగుమా.

తా. ఓలక్ష్మీదేవీ! సకలపదార్థముల నిచ్చుచున్న దానవును, కారణస్వరూపిణియును, సర్వజగత్పోషకురాలవును, సమస్తస్థిరనివాసురాలవును, సమస్తశత్రులకంటె నధికురాలవును, హిరణ్మయివియైనట్టి నీవు సుప్రసన్నురాలవగుమా!

సమస్తవిఘ్నౌఘవినాశకారిణీ
సమస్తభక్తోద్ధరణేవిచక్షణా,
అనన్తసౌఖ్యాది సుఖప్రదాయినీ
హిరణ్మయీ మే సయనే ప్రసన్నా.

ట్రీ. సమస్త...కారిణీ-సమస్త = సమస్తమయిన, విఘ్న=విఘ్నములు, నాశకారిణీ=నాశనముఁ జేయుచున్న దానవును, సమస్త...విచక్షణా-సమస్త=సమస్తమయిన, భక్త=భక్తులయొక్క, ఉద్ధరణే=ఉద్ధరించుటయందు, విచక్షణా=పండితురాలవైన, అనన్త...ప్రదాయినీ-అనన్త=అంతములేనటువంటి, సౌఖ్యాది=బ్రహ్మానందమును, సుఖ=సంసారసుఖమును, ప్రదాయినీ=ఇచ్చుచున్న దానవైన, హిరణ్మయీ=స్వర్ణచ్ఛాయగల, త్వం=నీవు, మే=నాయొక్క, సయనే=నేత్రమునందు, ప్రసన్నా=ప్రసన్నురాలవుగా, భవ=అగుమా.

తా. ఓలక్ష్మీదేవీ! సకలవిఘ్నములను నాశనముఁ జేయునట్టిదానవును, భక్తులనందఱను గాపాడుటయందు విచక్షణురాలవును, ఆనంతమగుబ్రహ్మానందమును, సంసారసుఖమును గలుగునట్లొనర్చుదానవును, హిరణ్మయివియైనట్టి నీవు నానేత్రముల కగపడుమా.

దేవి ప్రసీద దయనీయతమాయ మహ్యమ్
దేవాదినాథభవ దేవగణాధివద్యే,

మాతస్తవైవ సభవ పన్నిహితా నృణాం మే
ప్రత్యాసమం మమ ముఖే భవ సుప్రసన్నా. 10

ట్రీ. దేవాది...వద్యే-దేవాది=దేవతలు మొదలుగాఁ గలిగినవారలకు, ప్రభువగు ఇంద్రునిచేతను, భవ=ఈశ్వరునిచేతను, దేవగణ=దేవసమూహమువలన, అధివద్యే=నమస్కరింపఁదగినటువంటి, దేవి=ఓలక్ష్మీదేవీ! దయనీయ=మిక్కిలి శిక్షింపఁదగినటువంటి, మహ్యం=నాయొఱకు, ప్రసీద=అనుగ్రహమునుజేయుమా. మాతః=ఓతల్లీ! తవైవ=ఆలాగుననే, మే=నాయొక్క, నృణాం=మనుష్యులకు, పన్నిహితా=సమీపస్థురాలవుగా, భవ=అగుమా. ప్రత్యాసమం=నాయొక్క, ముఖే=ముఖమునందు, ప్రసన్నా=మిక్కిలిప్రసన్నురాలవుగా, భవ=అగుమా.

తా. దేవప్రభువగు ఇంద్రునిచేతను, ఈశ్వరునిచేతను, దేవగణముచేతను, నమస్కరింపఁదగినటువంటి, నాకు భర్తృయుక్తమైన ఓలక్ష్మీదేవీ! నీవే మనుష్యులకు కర్ణాడమైన నన్నుగ్రహింపుమా. నాసమీపమునకువచ్చి మనోవిష్టమైనట్లొనర్చుదానవైన సుప్రసన్నురాలవగుమా.

మాతస్తవ శ్రీరభయదానకరోర్ధిత స్తే
వ్యాప్తో మమేతి మయి దీనదయాళుకస్మే,
మాతస్సమర్పయ ముదా కిపగా కటాక్షం
మాఙ్గల్యబీజ మహిమాన మజస్ర మాతః. 11

ట్రీ. మాతస్త...మాతః-ఓయమ్మాలలితా! తే=నీయొక్క, శ్రీ=లక్ష్మీదేవియును, కరా=కరస్సునందును, ఊర్ధ్వ=ఆభయదానహస్తము, అర్పితః=ఉంపఁబడినది. ఇతి=ఈలాగున, దీన=దీనులయందు, దయాళుకస్మే=పరమదయాళుత్వముగలిగిన, మయి=నాయందు, వ్యాప్తః=సంతోషము కల్గినట్టి ఓలక్ష్మీదేవీ! మయి=నాయందు, ముదా=సంతోషము

చేత, కరుణా...మహిమానం=కరుణాకటాక్ష = కరుణారసముచేత నిండింపఁ బడిన కటాక్షమయొక్క, మాఙ్గల్య=సమస్తశుభములకు, బీజ=కారణమయిన, (అనఁగా కడగంటిచూపుచేత), మహిమానం = అతిశయమును, అజస్ర=జన్మములేనట్లు, సమర్పయ=ఁంపుమా.

శా. దీనసంరక్షకురాలవును, కల్లియంవైన యోలక్ష్మీదేవీ! "బాఁడా! ఇఁకను నీకు జన్మములే"దని నాశిరస్సునందు నీయభయహస్తమునుంచి మిక్కిలి సంతోషముతోఁ గూపిణాన్నదానవై, సమస్తశుభములకు బీజంబైన నీకడగంటిచూపుచే నాకిఁక జన్మలేనట్లు కటాక్షింపుమా.

కంఠబీజమ్:—ఓం, క్రాం, క్రీం, క్రూం, క్రైం, క్రౌం, క్రం, క్రః.

కటాక్ష ఇహ కామధుక్ తవ మనస్తు చింతామణిః
కరస్సురతరుస్సదానవనిధిస్త్వమేవేన్దిరే,
భవత్త్వదయారసో రసరసాయనఞ్చాస్త్వహమ్
ముఖం తవ కలానిధిర్విభవవాఞ్ఛితార్థప్రదమ్. ౬౦

టీ. కటాక్ష...ఫుక్=ఇహ=ఈలోకమునందు, తే=నీయొక్క, కటాక్ష=కడగంటిచూపు, కామధుక్=కామధేనువువంటిది, తవ=నీయొక్క, మనస్తు=మనస్సుయిననో, చింతామణిః = చింతామణివంటిది, తే=నీయొక్క, కరః=హస్తము, సురతరుః=కల్పవృక్షమువంటిది, హేఇన్దిరే=ఓలక్ష్మీదేవీ! సదా=ఎల్లప్పుడును, భవే=నీవే, నవనిధిః=నవనిధిస్వరూపిణివి, తవ=నీయొక్క, దయారసః=కృపారసము, అన్వహం=ప్రతిదినమునందు, రసరసాయనం=రసరుచికరమయిన, రసాయనం=రసాయనమువంటిది, వివిధ...ప్రదం=వివిధనానావిధమయిన, వాఞ్ఛితార్థప్రదం=వాఞ్ఛ=కోరఁబడిన, అర్థ=పదార్థములను, ప్రదం=ఇచ్చుచున్నటువంటి, తవ=నీయొక్క, ముఖం=ముఖము, కలా నిధిః=చంద్రునివంటిది.

శా. ఓలక్ష్మీదేవీ! ఈలోకమునందు నీకటాక్షము, మనస్సు, హస్తము, వరి కామధేనువు, చింతామణి, కల్పవృక్షములవలె కోరఁబడిన పదార్థములన్నిటిని యిచ్చును. నీవు సదా నవనిధిస్వరూపిణివి, నీదయారసము ఎల్లప్పుడును రుచికరమయిన రసాయనమువంటిది, నీముఖము విభవాంఛితార్థప్రదమగు చంద్రునివంటిది.

యథా రసస్పర్శనతోఽయసోఽపి
సువర్ణతా స్యాత్క్రమతే తథా తే,
కటాక్షసంస్పర్శనతో జనానామ్
అమఙ్గలానామపి మఙ్గలత్వమ్. ౬౧

టీ. యథా=వీలాగున, అయసోఽపి=ఇనుమువంటిదానికిని, రసస్పర్శనతః=రసపాదుసముయొక్క, స్పర్శనతః = స్పర్శముచేతను, సువర్ణతా = స్వర్ణత్వము, స్యాత్=సంభవించునో? హేకమలే=ఓలక్ష్మీదేవీ! తథా = అలాగున, తే=నీయొక్క, కటాక్షసంస్పర్శనతః=కటాక్ష=కడగంటిచూపుయొక్క, సంస్పర్శనతః=స్పర్శముచేత, జనానాం=జనులయొక్క, అమఙ్గలానామపి=అశుభగుణములకును, మఙ్గలత్వం=మంగళత్వము, స్యాత్=కలుగును.

శా. ఓలక్ష్మీదేవీ! ఇనుమునకు రసస్పర్శముచేత స్వర్ణత్వము వేవిధముగా గలుగునో అవిధముగా నీకటాక్షసంస్పర్శముచేత జనులయొక్క అశుభగుణములకును మంగళత్వము గలుగుచున్నది.

నేహాతి నాస్తీతి వచఃప్రవేకాత్
త్వీనో నమే కాఙ్క్షితం శ్రీరణాం ప్రయచ్ఛేః,
అతస్సదాస్మిన్నభయప్రదా త్వమే
సహైవ పత్న్యా మమ సన్నిధేహి. ౬౨

టీ. నేహ=ఓలక్ష్మీదేవీ! నేహ=ఇచ్ఛమానట్టిదియు, నాస్తీ=లేదనునట్టియు, వచఃప్రవేకాత్=వచఃమాటయొక్క, ప్రవేకాత్=ప్రయోగమువలన,

భీతస్సన్=భయమునొందినవాఁడనై, త్వాం=నిన్ను, శరణం=రక్షకురాలనుగా, అహం=నేను, ప్రపద్యే=పొందుచున్నాను. అతః=ఈకారణమువలన, త్వం=నీవు, సదా=ఎల్లప్పుడును, అస్మిన్ = ఈనాయందు, అభయప్రదాపతి=అభయమునిచ్చుచున్నదానవై, తిష్ఠ=ఉండుమా. పత్యాసహ ఇవ=భర్తయగునారాయణమూర్తితోఁగూడా, మమ = నాకు, సన్నిధేహి = సన్నిధానమునిమ్మా. (అనఁగా నాసమీపమునందుండుమా యని భావము.)

తా. ఓలక్ష్మీదేవీ! నేనితరులను దేహియని యడుగుటయును, నన్నాశ్రయించినవారలకు నాస్తియనిచెప్పుటయును, ఈరెంటివలన మిక్కిలిభయముఁ బొందినవాఁడనై, తద్భయనివారణార్థమై నిన్నాశ్రయించుచున్నాఁడను. ఈ దేహి, నాస్తియనుమాట యెప్పటికిని నాయందు లేనట్లు, అభయమిచ్చుచున్నదానవై నాయందు స్థిరముగానుండుమా. మఱియు భర్తయగు శ్రీమన్నారాయణమూర్తితోఁగూడా నాకు నీసన్నిధానము నిమ్మా.

కల్పద్రుమేణ మణినా సహితా సురభ్యా
శ్రీస్తే కలా మయి రసేన రసాయనేన,
ఆస్థాయినో మమచ దృక్కరపాణిపాద
స్పృష్ట్యా సువర్ణవపుషస్స్థిరజఙ్గమాస్స్యుః. ౯౩

టీ. హే శ్రీః=ఓలక్ష్మీదేవీ! కల్పద్రుమేణ = కల్పవృక్షముతోడను, మణినా=చింతామణితోడను, సురభ్యా=కామధేనువుతోడను, సహితా=కూడుకొన్నటువంటి, తే=నీయొక్క, కలా=కళ, మయి=నాయందలి (అనఁగా నామనస్సునందలి), రసాయనేన=మాధుర్యరసమునకు, అయనేన=స్థానమయిన, రసేన=భక్తిరసముతోడ, సహితా=కూడుకొనినదై, ఆస్థాయినః=తత్కళావిషయిక భక్తిరసమునకు స్థానమయిన (అనఁగా నీభక్తుఁడనైన), మమచ=నాయొక్కయు, దృక్కరపాణిపాదస్పృష్ట్యా=కటాక్షముయొక్కయు, కర=బాహువుయొక్కయు, పాణి=అఱచేతియొక్కయు, పాద=పాదముయొక్కయు. స్పృష్ట్యా=స్పర్శముచేత,

స్థిరజఙ్గమాః-స్థిర=పర్వతవృక్షాదిరూపమయిన అచేతన పదార్థములును, జఙ్గమాః=మనుష్యాదిరూపములయిన చేతన పదార్థములును, సువర్ణవపుషః=స్వర్ణరూపములు గలిగినవిగా, స్యుః=అగునుగాక.

తా. ఓలక్ష్మీదేవీ! నీకళ కల్పవృక్షము, చింతామణి, కామధేనువు రూపములయిన మంగళకర వస్తువులయందు ఏలాగుననున్నదో, అలాగున నా భక్తిరసమునందు వ్యాపించినదిగనుకనే ఆట్టి నాభక్తిరసముతోడ కూడుకొనిన, నీకళకు పాత్రుఁడనైన, నాయొక్క పాణి పాదాద్యవయవ స్పర్శముచేత చేతనాచేతనపదార్థములు, స్వర్ణరూపములుగా అగుఁగాకయని ప్రార్థించుచున్నాఁడను. (అనఁగా లోకమునందు లక్ష్మీకళకుపాత్రుఁడైన సౌభాగ్యవంతునియొక్క అవయవసంబంధముచేత, సకలపదార్థములు స్వర్ణమయములగుననిభావము.)

ఆద్యాదివిష్ణోస్స్థిరధర్మపత్నీ
త్వమమ్బ పత్యా మమ సన్నిధేహి,
ఆద్యాదిలక్ష్మీ త్వదనుగ్రహేణ
పదేపదే మే నిధిదర్శనం స్యాత్. ౯౪

టీ. హే అమ్బ=జగజ్జననివగు ఓలక్ష్మీదేవీ! త్వం=నీవు, ఆద్యా=సమస్తశక్తులకు మొదటిదానవు, ఆదివిష్ణోః=పురుషులకు మొదటివాఁడైన విష్ణుమూర్తికి, స్థిరధర్మపత్నీ-స్థిర=దృఢచిత్తురాలవైన, ధర్మపత్నీ=ధర్మభార్యవు, మమ=భక్తుఁడనైననాకు, త్వం=నీవు, పత్యాసహ=భర్తయగు నారాయణమూర్తితోఁగూడ, సన్నిధేహి=సమీపమునందుండుమా. హే ఆద్యాదిలక్ష్మీ-ఆద్యా=సమస్తశక్తులకు ప్రధానురాలవైన, హే ఆదిలక్ష్మీ = ఓయాదిలక్ష్మీ! త్వదనుగ్రహేణ-త్వత్=నీయొక్క, అనుగ్రహేణ=అనుగ్రహముచేత, మే=నాకు, పదేపదే=ప్రతియడుగునందును, నిధిదర్శనం-నిధి = ధననిధులయొక్క, దర్శనం=దర్శనము, స్యాత్=సంభవించునుగాక.

తా. జగజ్జననివగు ఓలక్ష్మీదేవీ! సమస్తశక్తులకు మొదటిదానవును, శ్రీమహావిష్ణువునకు స్థిరధర్మపత్నియునైన నీవు భక్తుఁడనైన నాకు శ్రీమన్నారాయణమూర్తితోఁగూడ నీ సన్నిధానమునిమ్ము; మఱియు సమస్తశక్తులకు ప్రధానురాలవైన ఓయాదిలక్ష్మీ! నీకృపచేత ప్రతియడుగునందును ధననిధుల యొక్క దర్శనము గలుగునట్లు అనుగ్రహింపుమా.

ఆద్యాదిలక్ష్మీ హృదయం పఠేద్యః
సరాజ్యలక్ష్మీ మచలాం తనోతి
మహాదరిద్రోఽపి భవేద్ధనాఢ్య
స్తదన్వయే శ్రీస్థిరతాం ప్రయాతి. ౯౫

టీ. యః=ఏపురుషుఁడు, ఆద్యాది...హృదయం-ఆద్యాదిలక్ష్మీ=సమస్తశక్తి ప్రధానురాలైన ఆదిలక్ష్మీయొక్క, హృదయం=హృదయమను పేరుగల గ్రంథమును, పఠేత్=చదువునో, సః=ఆపురుషుఁడు, అచలాం=స్థిరమయినటువంటి, రాజ్యలక్ష్మీం = రాజ్యసంపత్తును, తనోతి=పొందుచున్నాఁడు. మహాదరిద్రోఽపి=గొప్పదరిద్రుఁడైనప్పటికిని, ధనాఢ్యః-ధన=ద్రవ్యసంపత్తుచేత, ఆఢ్యః=సంపూర్ణుఁడుగా, భవేత్=అగును. తదన్వయే-తత్ = ఆపురుషునియొక్క, అన్వయే = వంశమునందు, శ్రీః=లక్ష్మీదేవి, స్థిరాం=స్థిరత్వమును, ప్రయాతి=పొందుచున్నది.

తా. ఏపురుషుఁడు సమస్తశక్తి ప్రధానురాలగు "ఆదిలక్ష్మీ హృదయము" అనుపేరుగల గ్రంథమును పఠించునో, ఆపురుషుఁడు స్థిరమయినటువంటి రాజ్యసంపత్తును బొందుచున్నాఁడు. మహాదరిద్రుఁడైనను ధనాఢ్యుఁడగుచున్నాఁడు. అతనియొక్క వంశమునందు లక్ష్మీదేవి స్థిరముగానుండును.

యస్య స్మరణమాత్రేణ తుష్టా స్యాద్విష్ణువల్లభా,
తస్యాభీష్టం దదాత్యాశు తం పాలయతి పుత్త్రవత్. ౯౬

టీ. విష్ణువల్లభా=విష్ణుపత్నియగులక్ష్మీదేవి. యస్య=ఏపురుషునికి, స్మరణమాత్రేణ=తన్ను స్మరించినందుచేతనే, తుష్టా=సంతుష్టురాలుగా, స్యాత్=అగునో, తస్య=ఆపురుషునికి, సా=ఆలక్ష్మీదేవి, ఆశు=శీఘ్రముగా, అభీష్టం=ఇష్టపదార్థమును, దదాతి=ఇచ్చుచున్నది. తాం=ఆపురుషుని, పుత్త్రవత్ = పుత్త్రునితో సమానముగా, పాలయతి=రక్షించుచున్నది.

తా. లక్ష్మీదేవి, ఏపురుషుఁడు తన్ను స్మరించినందుచేతనే సంతుష్టురాలగునో, ఆపురుషునికి కోరినపదార్థములను శీఘ్రముగా నొసంగుటయేగాక యతనిని తనపుత్త్రునివలెనుగా పాడుచున్నది.

ఇదం రహస్యం హృదయం సర్వకామఫలప్రదమ్,
జపః పఞ్చసహస్రన్తు పురశ్చరణముచ్యతే. ౯౭

టీ. సర్వకామఫలప్రదం-సర్వ = సమస్తమయిన, కామ=కోరఁబడిన, ఫల=ఫలమును, ప్రదం=ఇచ్చునట్టి, ఇదం=ఈ, హృదయం=లక్ష్మీహృదయము, రహస్యం=పరమరహస్యమయినది. పఞ్చసహస్రంతు=ఐదువేలమార్లు, జపః = జపము, పురశ్చరణం=పురశ్చరణముగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. (అనఁగా గురువుచేత నుపదేశింపఁబడిన లక్ష్మీహృదయరూపమహామంత్రమును భక్తుఁడైనవాఁడు ఐదువేలమార్లు మరల జపింపవలయునని భావము.

త్రికాలమేకకాలంవా నరో భక్తిసమన్వితః,
యః పఠేచ్ఛృణుయాద్వాపి స యాతి పరమాం శ్రియమ్.

టీ. త్రికాలం=మూఁడుకాలములయందైనను, ఏకకాలంవా=ఒకకాలమందైనను, భక్తిసమన్వితః=భక్తితోఁగూడుకొన్నటువంటి, యః=ఏ, నరః = మనుష్యుఁడు, పఠేత్=పఠించునో, శృణుయాద్వాపి=వినునో, సః = ఆపురుషుఁడు, పరమాం=ఉత్తమమయిన, శ్రియం=సంపత్తును, యాతి = పొందుచున్నాఁడు.

తా. ఏపురుషుడు ఈ లక్ష్మీహృదయమనుస్తోత్రమును భక్తితో గూడుకొన్నటువంటివాడై మూడుకాలములయందైనను ఒకకాలమందైనను పఠించునో, లేక వినునో ఆపురుషుడు, ఉత్తమమయిన సంపత్తుకు బడయుచున్నాడు.

మహాలక్ష్మీం సముద్దిశ్య నిశి భార్గవవాసరే,
ఇదంశ్రీ హృదయంజప్త్వా పఞ్చవారం ధనీభవేత్. ౯౯

టీ. మహాలక్ష్మీం=మహాలక్ష్మిని, సముద్దిశ్య=ఉద్దేశించి, భక్తః=భక్తుడైనవాడు, పఞ్చవారం=ఐదువారములు, భార్గవవాసరే=ప్రతిశుక్రవారమునందు, నిశి=రాత్రికాలమునందు, ఇదం=ఈ, శ్రీహృదయం=లక్ష్మీహృదయమును, జప్త్వా=జపించి, ధనీ=ధనవంతుడుగా, భవేత్=అగును.

తా. భక్తుడైనవాడు మహాలక్ష్మిని యుద్దేశించి ఐదుశుక్రవారములు రాత్రికాలమునందు ఈలక్ష్మీహృదయమును జపించినచో ధనవంతుడగును.

అనేనహృదయేనాస్మం గర్భిణ్యై అభిమన్త్రితమ్,
దదాతి తత్కులే పుత్రో జాయతే శ్రీపతిస్సయమ్. ౧౦౦

టీ. అనేనహృదయేన = ఈ లక్ష్మీహృదయరూప మహామంత్రముచేత, అభిమన్త్రితం=మంత్రింపబడినటువంటి, అన్నం=అన్నమును, గర్భిణ్యై=గర్భవతియగు స్త్రీ అకు, దదాతిచేత్=ఇచ్చుచున్నవాడైనచో, తత్కులే=భక్తుడు=శుక్రవారమునందు. రమా=లక్ష్మీదేవియొక్క, ఉత్సవే=ఉత్సవమునందు, సన్నిహితేపతి=సమీపించినపతిగలుగుచుండగా, భక్త్యా=భక్తిచేత, లక్ష్మీహృదయం=లక్ష్మీహృదయమును, యథా=ఏవిధముగా, పఠేత్=పఠించునో, తథా=ఆవిధముగా, సః=ఆపురుషుడు, ఏకాత్రవారవృద్ధ్యా=ఏకాత్రవారవృద్ధిచేత, సౌవర్ణ=యాం = బంగారువికారమయిన, సుదృష్టిం = మంచిదృష్టిని, లభేత్ = పొందును.

తా. ఏపురుషుడు ఆశ్వయుజమాసశుక్లపక్షమునందు లక్ష్మీదేవి యుత్సవమునందు లక్ష్మీహృదయమును భక్తితో

నరేణాన్యథవా నార్యా లక్ష్మీహృదయ మన్త్రితే,
జలే పీతే చ తత్పుంసో మన్దభాగ్యో నజాయతే. ౧౦౧

టీ. నరేణాపి=పురుషునిచేతగాని, అథవా=లేక, నార్యాపి=స్త్రీచేతగాని, లక్ష్మీహృదయమన్త్రితే=లక్ష్మీహృదయ=లక్ష్మీహృదయమను మహామంత్రముచేత, మన్త్రితే=మంత్రింపబడినటువంటి, జలే=ఉదకము. పీతేసతి=త్రాగబడినమీదటనుండగా, తత్పుంసః=వారిపురుషునందు, మందభాగ్యో=భాగ్యహీనుడు, నజాయతే=పుట్టడు.

తా. పురుషుడుగాని, స్త్రీగాని లక్ష్మీహృదయమహామంత్రముచేత మంత్రింపబడినటువంటి యుదకమును త్రాగునుపక్షమునందు దరిద్రుడైనవాడు పుట్టనే పుట్టడు.

య ఆశ్వయుజే మాసేచ శుక్లపక్షే
రమోత్సవే సన్నిహితేచ భక్త్యా,
పఠేత్తదాసో స్తరవారవృద్ధ్యా
లభేత సౌవర్ణమయీం సుదృష్టిమ్. ౧౦౨

టీ. యః=ఏపురుషుడు, ఆశ్వయుజమాసేచ = ఆశ్వయుజమాసమునందు, శుక్లపక్షే=శుక్లపక్షమునందు. రమా=లక్ష్మీదేవియొక్క, ఉత్సవే=ఉత్సవమునందు, సన్నిహితేపతి=సమీపించినపతిగలుగుచుండగా, భక్త్యా=భక్తిచేత, లక్ష్మీహృదయం=లక్ష్మీహృదయమును, యథా=ఏవిధముగా, పఠేత్=పఠించునో, తథా=ఆవిధముగా, సః=ఆపురుషుడు, ఏకాత్రవారవృద్ధ్యా=ఏకాత్రవారవృద్ధిచేత, సౌవర్ణ=యాం = బంగారువికారమయిన, సుదృష్టిం = మంచిదృష్టిని, లభేత్ = పొందును.

తా. ఏపురుషుడు ఆశ్వయుజమాసశుక్లపక్షమునందు లక్ష్మీదేవి యుత్సవమునందు లక్ష్మీహృదయమును భక్తితో

ఏకోత్తరవారవృద్ధిచేత ఏవిధమున పారాయణముఁ జేయునో ఆపురుషుఁడావిధమున, బంగారు వికారమయిన సువృష్టినిబొందును.

య ఏకభక్త్యాన్వహమేకవర్షమ్
విశుద్ధధీస్సప్తతివారజాపీ,
స మన్దభాగ్యోపి రమాకటాక్షాత్
భవేత్సహస్రాక్షశతాధిక శ్రీః. ౧౦౩

టీ. యః=ఏ పురుషుఁడు, ఏకవర్షం=ఒక సంవత్సరకాలము, అన్వహం=ప్రతిదినమునందును, ఏకభక్త్యా=ముఖ్యమయిన భక్తిచేత, సప్తతివారజాపీ-సప్తతివార=డెబ్బదిమారులు, జాపీ=జపించుచున్నవాఁడై, విశుద్ధధీః=నిర్మలబుద్ధిగలవాఁడుగా, స్యాత్=అగునో? సః=ఆపురుషుఁడు, మన్దభాగ్యోపి=దరిద్రుఁడైనప్పటికిని, రమాకటాక్షాత్=లక్ష్మీకటాక్షమువలన, సహస్రాక్షశతాధిక శ్రీః-సహస్రాక్ష=ఇంద్రునివంటి, శతాధిక శ్రీః=నూరింతలు పరిపూర్ణసంపత్తుఁగలవాఁడుగా, భవేత్=అగును.

తా. ఏపురుషుఁడు, ఒక సంవత్సరకాలము ప్రతిదినమునందు దృఢమయిన భక్తితోఁడ, డెబ్బదిమారులు లక్ష్మీహృదయమును జపించుచున్నవాఁడై, విశుద్ధమగు బుద్ధిగలవాఁడగునో, ఆ పురుషుఁడు దరిద్రుఁడైనను, లక్ష్మీదేవి యనుగ్రహమువలన, ఇంద్రునితో సమానమగు నూరింతలు సంపూర్ణమైన ఐశ్వర్యముగలవాఁడుగా నగును.

శ్రీశాఙ్ఘ్రిభక్తిం హరిదాసదాస్యం
ప్రపన్నమన్త్రార్థదృఢైకనిష్ఠామ్,
గురోస్స్మృతిం నిర్మలబోధబుద్ధిం
ప్రదేహి మే తే పరమంపదం శ్రీః. ౧౦౪

టీ. హే శ్రీః=ఓలక్ష్మీదేవీ! శ్రీశాఙ్ఘ్రిభక్తిం-శ్రీశ = శ్రీమన్నారాయణమూర్తియొక్క, ఆఙ్ఘ్రిభక్తిం = పాదభక్తిని, హరిదాసదాస్యం-హరి

దాస=నారాయణభక్తులయొక్క, దాస్యం=కైంకర్యమును, ప్రపన్న...నిష్ఠాం-ప్రపన్న=జ్ఞానవిషయములయిన, మన్త్ర=మహామంత్రములయొక్క, అర్థ=అర్థమునందు, దృఢ=స్థిరమయిన, ఏక=ముఖ్యమయిన, నిష్ఠాం=ఆసక్తిని, గురోః=గురువుయొక్క, స్మృతిం=స్మరణమును, నిర్మలబోధబుద్ధిం-నిర్మల = స్వచ్ఛమయిన, బోధ = జ్ఞానమును, బుద్ధిం=బుద్ధిని, తే=నీయొక్క, పరమంపదం=ఉత్తమస్థానమును, మే=నాకొఱకు, ప్రదేహి=ఇమ్మా.

తా. ఓలక్ష్మీదేవీ! శ్రీమన్నారాయణమూర్తియొక్క పాదములయందలి భక్తిని, హరిదాసులయొక్క కైంకర్యమును, జ్ఞానవిషయములయిన మహామంత్రములయొక్క యర్థమునందు దృఢైకనిష్ఠయు గురువుయొక్క స్మరణమును, స్వచ్ఛమయినజ్ఞానమును, బుద్ధిని, నీయుత్తమస్థానమును నాకను గ్రహింపుమా.

పృథ్వీపతిత్వం పురుషోత్తమత్వం
విభూతివాసం వివిధార్థ సిద్ధిమ్,
సంపూర్ణకీర్తిం బహువర్షభోగం
ప్రదేహి మే లక్ష్మీ పునః పునస్త్వమ్ ౧౦౫

టీ. పృథ్వీపతిత్వం=ప్రభుత్వమును, పురుషోత్తమత్వం=పురుషశ్రేష్ఠత్వమును, విభూతివాసం=ఐశ్వర్యముతో గూడినమందిరమును, వివిధార్థసిద్ధిం-వివిధ=అనేకవిధములుగలిగిన, అర్థ=ప్రయోజనములయొక్క, సిద్ధిం=సిద్ధిని, సంపూర్ణకీర్తిం-సంపూర్ణ=పరిపూర్ణమయిన, కీర్తిం = యశస్సును, బహువర్ష భోగం-బహువర్ష=అనేకసంవత్సరములయందు, భోగం = అనుభవింపఁదగిన సుఖమును, హేలక్ష్మీ=ఓలక్ష్మీదేవీ! త్వం=నీవు, మే=నాకొఱకు, పునః పునః=మాటిమాటికి, ప్రదేహి=ఇమ్మా.

తా. ఓ లక్ష్మీదేవీ! ప్రభుత్వమును, పురుషోత్తమత్వమును వివిధార్థసిద్ధిని పరిపూర్ణమయిన కీర్తిని, అనేక సంవత్సరములయం దనుభవింపదగిన సుఖమును, వాకిపటికిని కలుగునట్లు అనుగ్రహింపుమా.

వాదార్థసిద్ధిం బహులోకవశ్యం
వయస్థిరత్వం లలనాసుభోగమ్,
పౌత్రాదిలబ్ధిం సకలార్థసిద్ధిం
ప్రదేహి మే భార్గవి జన్మజన్మని ౧౦౬

టీ. హే భార్గవి=ఓలక్ష్మీదేవీ! వాదార్థసిద్ధిం=వాక్ప్రజ్ఞానసిద్ధిని, బహులోకవశ్యం=అనేకజనులయొక్క, వశ్యం=స్వాధీనపఱచుకొనుటను, వయస్థిరత్వం=వయస్సుయొక్క, స్థిరత్వం=వృద్ధిని, లలనాసుభోగమ్=స్త్రీలయొందు, భోగము=సుఖమును, పౌత్రాదిలబ్ధిం=పౌత్రాది=పుత్రపుత్రాదులయొక్క, లబ్ధిం=ప్రాప్తిని, సకలార్థసిద్ధిం=సకలార్థ=సమస్తమయిన, సిద్ధిం=సిద్ధిని, జన్మజన్మని=ప్రతిజన్మమునందును, మే=నాకు, ప్రదేహి=ఇమ్ము.

తా. ఓలక్ష్మీదేవీ! వాక్ప్రజ్ఞానసిద్ధిని, బహుజనవశ్యమును, వయస్థిరత్వమును, స్త్రీలయందుసుఖమును, పుత్రపౌత్రాదిసంపత్తులయొక్క ప్రాప్తిని, సమస్తమయిన సిద్ధిని, ప్రతిజన్మమునందును నాకు కలుగునట్లు అనుగ్రహింపుమా.

సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః,
కల్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతివృద్ధిం కురు మే గృహే శ్రీః ౧౦౭

టీ. హే శ్రీః=ఓలక్ష్మీదేవీ! మే=నాయొక్క, గృహే=గృహమునందు, సువర్ణవృద్ధిం=సువర్ణ=స్వర్ణము యొక్క, వృద్ధిం=అభివృద్ధిని, కురు=చేయుమా, సుధాన్యవృద్ధిం=సుధాన్య=ధాన్యములయొక్క, వృద్ధిం=అభివృద్ధిని, కురు చేయుమా? కల్యాణవృద్ధిం=కల్యాణ=శుభములయొక్క, వృద్ధిం=అభివృద్ధిని, కురు=చేయుమా? విభూతివృద్ధిం=విభూతి=ఐశ్వర్యములయొక్క, వృద్ధిం=అభివృద్ధిని, కురు=చేయుమా.

తా. ఓలక్ష్మీదేవీ! నాయొక్క గృహమునందు, స్వర్ణ ధాన్య కల్యాణైశ్వర్యాభివృద్ధులు కలుగునట్లు అనుగ్రహింపుమా.

టీ. బీజాక్షరములు—ఓం, యుం, ఐం, కం, లం, వం, క్రీం.

ధ్యాయేల్లక్ష్మీం ప్రహసితముఖీం కోటిబాలార్కభాసాం
విద్యుద్వర్ణాంబరవరధరాం భూషణాఢ్యాంగయష్టిం,
బీజాపూరం సరసిజయుగం బిభ్రతీం స్వర్ణపాత్రం
భద్రాయుక్తాం మహాభయదాం మహ్యమవ్యచ్యుతశ్రీమ్ ౧౦౮

టీ. భద్రాం=భద్రుడను, ప్రహసితముఖీం=ప్రహసిత=మిక్కిలినవ్వుచున్న ముఖీం=ముఖముగలదియు, కోటిబాలార్కభాసాం=కోటి=కోటిసంఖ్యగల, బాలార్క=బాలసూర్యులయొక్క, భాసాం=తేజస్సువంటి తేజస్సుగలదియు, విద్యుద్వర్ణాంబరవరధరాం=విద్యుత్=మెఱపుయొక్క, వర్ణ=కాంతిగల, అంబర=వస్త్రములలో, వర=శ్రేష్ఠమయిన వస్త్రమును, ధరాం=ధరించినదియు, భూషణాఢ్యాంగయష్టిం=భూషణ=ఆభరణములచేత, ఆఢ్య=సంపూర్ణమైన, అంగ=అవయవములు గలిగినదియు, బీజాపూరం=బీజాపూరము=మాదీఫలం (ఆసగా మొలకపైసెం), బిభ్రతీం=ధరించినదియు, సరసిజయుగం=సరసిజ=కమలములయొక్క, యుగం=జంటను, స్వర్ణపాత్రం=బంగారుపాత్రమును, బిభ్రతీం=ధరించుచున్నదియు, భద్రాం=భద్రుడను, నారాయణమూర్తిని, యుక్తాం=కూడుకొన్నదియు, మహాభయదాం=మహా=మిక్కిలి

కును, ముహుః = మాటికి, అభయదాం = అభయము నిచ్చుచున్నదియు, అచ్యుత శ్రీం-అచ్యుత=నశింపనటువంటి, శ్రీం=రూపలావణ్య సంపత్తుగలిగిన, లక్ష్మీం=లక్ష్మీదేవిని, ధ్యాయేత్=ధ్యానింపవలయును.

తా. మిక్కిలి నవ్వుచున్న ముఖముగలిగినదియు, మెఱుపు కాంతి వంటి కాంతిగలిగిన శ్రేష్ఠమగు వస్త్రమును ధరించినదియు, ఆభరణములచేత సంపూర్ణురాలైనదియు, మంచిప్రకాశముగలిగినదియు, సస్యాంకురరూపమయిన కర్ణభూషణమును, పద్మములయొక్క జంటను, బంగారు పాత్రమును ధరించుచున్నదియు, భర్తయగు నారాయణమూర్తితోడ కూడుచున్నదియు, నాకొఱకు పలుమా ఱభయప్రదానముఁజేయుచున్నదియు, నశింపనటువంటి రూపలావణ్యసంపదగలిగినదియు నైన లక్ష్మీదేవిని భక్తుఁడైనవాఁడు ధ్యానింపవలయును.

ఇత్యాధర్వణరహస్యే - ఉత్తరభాగే
ఆద్యాది శ్రీమహాలక్ష్మీహృదయస్తోత్రమ్
సంపూర్ణమ్.

శ్రీ రస్తు.

నారాయణహృదయము

ఆంధ్రవ్యాఖ్యానసహితము.

హరిః ఓమ్. అస్య శ్రీనారాయణహృదయస్తోత్రమ
భార్గవఋషిః, అనుష్టుప్ఛన్దః, లక్ష్మీ
దేవతా లక్ష్మీనారాయణప్రీత్యర్థే జపే

ఆథ న్యాసమ్.

ఓం నారాయణః పరంజ్యోతిరితి అఙ్గుష్ఠాభ్యాంనమః.
ఓం నారాయణః పరంబ్రహ్మేతి తర్జనీభ్యాంనమః.
ఓం నారాయణః పరో దేవఇతి మధ్యమాభ్యాంనమః.
ఓం నారాయణః పరంధామేతి అనామికాభ్యాంనమః.
ఓం నారాయణః పరోధర్మఇతి కనిష్ఠికాభ్యాంనమః.
ఓం విశ్వం నారాయణస్సాక్షాదితి కరతలకరపృష్ఠాభ్యాంన
ఓం నారాయణః పరంజ్యోతిరితి హృదయాయనమః.
ఓం నారాయణః పరంబ్రహ్మేతి శిరసేస్వాహా.
ఓం నారాయణః పరో దేవఇతి శిఖాయైవౌషట్.
ఓం నారాయణః పరంధామేతి కవచాయహుమ్.
ఓం నారాయణః పరోధర్మఇతి నేత్రాభ్యాంవౌషట్.
ఓం విశ్వం నారాయణస్సాక్షాదితి అస్త్రాయఫట్.